


# నవభూమి

## జిల్లా అనుబంధం

23 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


### ప్రజలు సురక్షిత, ఆనంద దీపావళి జరుపుకునేలా

# పటిష్ట చర్యలు చేపట్టాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, అక్టోబర్ 22 :** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 31న జరుపుకునే దీపావళీ పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్ఆర్%�డ%బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. షాపుల ఏర్పాటు అనుమతుల మంజూరు లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మునిసిపల్, గ్రామ పంచాయతీ అనుమతులు ఉండాలన్నారు. షాపులు ప్రేలుడు రహిత సామాగ్రితో తయారయి ఉండాలన్నారు. షాపు షాపుకు కనీసం 3 మీటర్ల దూరం పాటించాలన్నారు. ఎదురెదురుగా షాపుల ఏర్పాటు వుండరాదన్నారు. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించి ఉండకుండా చూడాలన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. మైదానంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇసుక, వాటర్ ట్యా%శీ%కర్లు, ఫైర్ ఇంజన్ల ను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ పనుల్లో లూజ్ వైర్లు, అతుకుల వైర్లు లేకుండా చూడాలని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లతో వైద్య శిబిరం ఏర్పాటుచేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, దీపావళి పండుగ రోజు, స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ప్రమాదాలు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం. 1077 కు కాల్ చేస్తే, అధికారులు స్పందించి, వెంటనే చర్యలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఎస్బి ఏసీపీ సాంబరాజు, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఎస్ఆర్%�డ% బిజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జకీరుల్లా, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వి. సుబ్బారావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీఉల్లా, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు సంపత్ కుమార్, వేణు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





### కూనంనేని కృషితో రూ.16.70కోట్ల

# అభివృద్ధి నిధులు మంజూరు

- పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరు
- సోములగూడెం బూడిదవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరు
- బ్రిడ్జీలు, రోడ్ల నిర్మాణానికి మరో రూ.6.70కోట్లు మంజూరు
- మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా: కూనంనేని



**కొత్తగూడెం అక్టోబర్ 22 నవభూమి ప్రతినిధి :** సుదీర్ఘకాలంగా గ్రామీణ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించి వాటి పరిస్కారంకోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిర్విరామంగా చేస్తున్న కృషికి అనతికాలంలోనే ఫలితాలు లభిస్తున్నాయి. పట్టణంలోని పాతకొత్తగూడెం నుంచి చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి రహదారిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన కూనంనేని ప్రతిపాదనలు అందించిన ఫలితంగా బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ. 6. 50కోట్లు మంజూరయ్యాయి. నణ్యతండా మీదుగా బేతంపూడి నుంచి నల్లవాగు వరకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ. 1. 80కోట్ల మంజూరి లభించింది, పాల్వంచ మండలంలోని సోములగూడెం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ. 4. 00కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో గడ్డిగుట్ట తండా మీదుగా తెలగరామవరం నుంచి పులిగుండం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి, పాల్వంచ మండలంలో పుల్లాయిగూడెం నుంచి ప్రభాత్ నగర్ వరకు గతంలో రూ.కోటి మంజూరు కాగా మరో రూ. 70లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామం నుంచి రూప్లా తండా రోడ్డులో రూ. 1కోటితో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషిచేస్తున్నామని, నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన రహదారులు, బ్రిడ్జిల పునర్నిర్మాణానికి సంబంధిత మంత్రులు, అధికారులకు ప్రతిపాదనలు అందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తాజాగా రూ. 16. 70కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మారుమూల బీపల్లెల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషిచేస్తున్నామని, ప్రతి గ్రామం మెరిసేలా..మురిసేలా అభివృద్ధి చేసి ప్రజలముందు ఉంచుతామని కూనంనేని స్పష్టం చేశారు.




పెరగని మెనూ చార్జీలతో మధ్యాహ్నం భోజనం వర్కర్లు అవస్థలు

# విలేకరులపై దాడి చేసిన వారిని శిక్షించాలి... టిఆర్ఎస్

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 21 :** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో పత్రికా విలేఖరి సుదర్శన్ పై మరణాయుధాలతో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని శిక్షించాలని మండల టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు మాట్లాడుతూ మండల టిఆర్ఎస్ పార్టీ పక్షాన విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ప్రపంచానికి మూడో నేత్రమైన పత్రిక విలేకరిపై అమానుషంగా అతి కిరాతకంగా ఆయుధాలతో దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రజాస్వామ్య దేశంలో హింసకు తావు లేదని పత్రికలు విలేకరులు మూడవ నేత్రంగా పని చేస్తున్నారని అలాంటి విలేకరిపై దాడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.ఇలాంటి దాడులు ఎవరు చేసిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,గాయపడ్డ విలేఖరికి మెరుగైన వైద్య సదుపాయాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. విలేకరిపై దాడి ఘటన సభ్య సమాజం తలదించు కునే విధంగా ఉందని పంబి సాంబశివరావు, మాజీ జడ్పిటిసి శీలం కవిత,మాజీ వైస్ ఎంపీపీ సూరనేని రామకోటేశ్వర రావు,సొసైటీ చైర్మన్ లు అనుమోలు సాంబశివ రావు,ముల్పూరి శ్రీనివాస రావు,మాజీ ఎంపీటీసీలు షేక్ మస్తాన్ వలి,సగ్గుర్తి కిషోర్ బాబు,సంక్రాంతి కృష్ణారావు,కుడుముల మల్లికార్జున రెడ్డి,పొట్ట పింజర నరసింహ,మాజీ సర్పంచ్ లు యరమల విజయ భాస్కర్ రెడ్డి,కోట శ్రీనివాస రావు,కామిశెట్టి పవన్ కుమార్,భుక్యా రంగ,ఇనపనూరి శివాజీ నాయకులు యరమల కృష్ణారెడ్డి, వేమిరెడ్డి బాల రాఘవ రెడ్డి,షేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మందారపు చినబాబు,మాదాల వెంకటేశ్వరరావు,బుచ్చి బాబు,బుల్లబ్బాయి, నరేష్,కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,కొండెపాటి సాంబశివ రావు,శీలం నరేందర్ రెడ్డి,తిరుపతిరావు,ఎదురు రామి రెడ్డి,కత్తి నాగేశ్వర రావు,కాలేశ్వర రావు, ఆవుల ముత్తయ్య, దేవరకొండ రవి,షేక్ బాజీ, షేక్ ఇమాంసా,భూక్య రాము,పెనుగొండ రవి,నీలం రవి,కాలసాని వెంకట నారాయణ, రామిరెడ్డి,షేక్ బాబు షా,ఇనపనూరి భాస్కర రావు,పులి శిరీష, సింహాద్రి వెంకటేశ్వరరావు,బుడిగెల్లి ప్రకాష్,తోటపల్లి బాలరాజు,గొల్లపూడి యాకోబు,అడ్డంకి కిషోర్, తోట శ్రీనివాసరావు, కలపాల ప్రవీణ్,కృష్ణ, నాగమల్లేశ్వరరావు,హరి శివ,అరిగెల నాగేశ్వరరావు తదితర నాయకులు సుదర్శన్ పైదాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

### మొరంపల్లి బంజర్‌లో పాదయాత్ర కరపత్రిక ఆవిష్కరణ

**బూర్గంపాడు అక్టోబర్ 22 నవభూమి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర (ఎస్సీ కాలనీలో)ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 25న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాదయాత్ర కరపత్రాలను మంగళవారం బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామస్తుల, యువత సమక్షంలో జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఈ ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా వాపోయారు. మాలలందరూ ఐక్యతతో ఈనెల 25న భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు జరగబోయే మహాపాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మొరంపల్లి బంజర గ్రామ మాలలను ఈ కోరడం జరిగింది. అనంతరం పాదయాత్ర కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొజ్జ ప్రసాదు, బర్ల బాబు, సెనగ వెంకటేశ్వర్లు, సెనగ బాబు, కుక్కల రామ్మూర్తి, బిల్లా రాము, సెనగ రాంబాబు, పొందు చిట్టిబాబు, శనగ అప్పారావు, బుడిపిటి శ్రీనివాసరావు, కుక్కల వెంకన్న, శనగ వీరకుమార్, పెరుమల అజయ్, పిల్లి లాలయ్య, సాంబ, బొజ్జ ప్రవీణ, వరకా వేణు, రవి కిరణ్, సునీల్, మహిళా నాయకురాలు, పిల్లి ఆదిలక్ష్మి, తుమ్మల పున్నమ్మ, బిల్లా వెంకటరమణ, గొంతెమ్మ, పుట్టి వెంకటరమణ, శనగ నిర్మల, బర్ల నర్సమ్మ, సెనగ సరళ, పుట్టి లావణ్య, బిల్లా నవ్య, బిల్లా నాగవేణి, గ్రామస్తులు, యువతఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### పెరగని మెనూ చార్జీలతో

# మధ్యాహ్నం భోజనం వర్కర్లు అవస్థలు

- నాలుగేళ్లుగా పాత ధరలే చెల్లిస్తున్న ప్రభుత్వం
- ఏఐటీయూసీ నేత నిమ్మటూరి రామకృష్ణ




**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 22 :** పెరగని మెనూ చార్జీలతో మధ్యాహ్నం భోజనం వర్కర్లు అవస్థలు పడుతున్నారని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం రాష్ట్ర నేత నిమ్మటూరి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఎంఈఓ కార్యాలయం దగ్గర ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీల ధరలను పెంచడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం ప్రతి ఏటా 10 శాతం ధరలు పెంచాల్సి ఉంటుందన్నారు. ఈ నిబంధనలను ప్రభుత్వాలు తుంగలో తొక్కాయన్నారు. ప్రతి ఏటా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వాలు విద్యార్థులకు చెల్లించాల్సిన మెనూ చార్జీలను పెంచకపోతే పోషకాలతో కూడిన ఆహారం ఎలా అందించగలరని నిమ్మటూరి ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు మధ్యాహ్న భోజన వర్కర్లకు ఇవ్వటం లేదన్నారు.రోజు, రోజుకు బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానందుతున్న విషయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించారు. బహిరంగ మార్కెట్లో కోడి గుడ్డు ధరలు ఏడున్నర రూపాయలు ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం ఐదు రూపాయలు చెల్లిస్తోందన్నారు. ప్రతి విద్యార్థికి వారానికి మూడు కోడి గుడ్లు పెట్టడం ఎలా సాధ్యమన్నారు. అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు ఇవి తెలియని విషయాలు కాదన్నారు. తెలియనట్లు నటిస్తే విద్యార్థులకు పోషకాహారం లభించునున్నారు. గత విద్యా సంవత్సరం నుంచి సెప్టెంబర్ వరకు 13 నెలల కాలానికి రావాల్సిన కోడిగుడ్ల బిల్లులు అక్టోబర్ చివర వరకు చెల్లించక పోతే నవంబర్ ఫస్ట్ నుంచి పిల్లలకి కోడిగుడ్లు పెట్టలేమని మధ్యాహ్న భోజన వర్కర్లు అంటున్నారన్నారు. ఆర్థిక భారం మోయటం సామాన్య కుటుంబాలకు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఇప్పటికే కోడిగుడ్ల షాపుల దగ్గర లక్షలాది రూపాయలు అప్పులు చేయటం జరిగిందన్నారు.ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచించి కోడిగుడ్డు బిల్లుల బకాయిలను చెల్లించాలన్నారు. అల్పాహారం బిల్లులు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రెండు వేల రూపాయల వేతన బకాయిలు విడుదల చేయాలన్నారు. ఐదు నెలలుగా ఇవ్వడం లేదన్నారు. తొమ్మిదవ, పదవ తరగతుల మెనూ చార్జీలు కూడా వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలకి పదివేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అటువంటి వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికులకు కనీస బీమా 10 లక్షలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. కార్మికులకు ఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తెలగారపు రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తడక మల్ల యోబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మహాదేవ లక్ష్మి, షేక్ రహీం మున్నీస, జె వెంకటలక్ష్మి, పూసి సీత, సక్కుబాయి, శ్రీలక్ష్మి, జరీనా, అనసూర్య, నాగలక్ష్మి, సుజాత, రాములమ్మ, కృష్ణవేణి,రత్నమాల, సుశీల, రాజ్యలక్ష్మి తదితరులు

# మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

- యువత దూరంగా ఉండాలి
- పిల్లల నడవడికను పెద్దలు గమనించాలి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 22 :** మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మించాలని, ఇందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఇటీవల సత్తుపల్లి ప్రాంతంలో గంజాయి వినియోగం, విక్రయాలలో దొరికిన యువతకు, వారి తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థి దశలోనే అలవాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన లో వస్తున్న మార్పులను గమనించాలన్నారు. వారి స్నేహాల పైన దృష్టి పెట్టాలన్నారు. కళాశాల లో అడుగుపెట్టిన విద్యార్థి కొత్త లోకంలోకి వచ్చినట్లుగా ఉంటుందన్నారు. ఈ దశలోనే చెడు అలవాట్ల వైపు తెలియకుండానే స్నేహితుల ప్రభావంతో వెళ్లే అవకాశాలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాల విక్రయదారులు ఈ దశలో ఉన్న విద్యార్థులనే ఆకర్షించే ప్రయత్నం చేస్తారన్నారు. ఒకసారి అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. డ్రగ్స్ మహమ్మారి అత్యంత భయంకరమైన వ్యసనమన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి లాంటివి శరీరానికి హాని చేస్తాయన్నారు. పెద్దలు గమనించకపోతే జీవితం అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయి బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరమయ్యాయని వివరించారు. డ్రగ్స్, గంజాయి సేవించేవారు మత్తులో విచక్షణ కోల్పోతారన్నారు. ఆ సమయంలో ఎటువంటి అనార్థాలకు పాల్పడుతారో తెలుసుకోలేని మానసిక స్థితి ఏర్పడుతుందన్నారు. ఆ క్షణం లో చేసే తప్పు లతో జీవితాంతం పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. సమాజంలోనూ గౌరవ మర్యాదలు కోల్పోతారన్నారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంన్నారు. గంజాయికి అలవాటు మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడినవారు ఉంటే వారి వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా నియంత్రించాలన్నారు. దొంగతనాల కట్టడికి రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు, సిఐ కిరణ్ పాల్గొన్నారు.



# బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు

### పలువురి నుండి సర్వత్ర హర్షం వ్యక్తం






**తిరుమలాయపాలెం అక్టోబర్ 22 =మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరి ఉపాధ్యాయులకు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కింది. హైదారాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిన్న రాత్రి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటి చెర్మైన్ డాక్టర్ కమల మనోహర్, స్కై లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ నరేందర్ స్వామి ల చేతులమీదుగా ఇద్దరు ఉపాధ్యాయులు అవార్డును అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరు విద్యార్థులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా సిద్ధం చేశారు. పాఠశాల సమయంలోనే కాకుండా అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులలో నైపుణ్యాలు విలువలను సామర్థ్యాలను పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ లాంటి నిస్వార్థ సేవకులకు రాష్ట్ర స్థాయి రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. వారికి మరెన్నో అవార్డులు కూడా రావాలని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు, మిత్రులు ఆకాంక్షిస్తున్నారు.

# చేప పిల్లలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో రమేష్

**ఏన్కూరు, నవభూమి, అక్టోబర్ 22 :** మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరు లో చేప పిల్లలను ఎంపీడీవో రమేష్ చేతుల మీదుగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న చేప పిల్లలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏన్కూరు మండలానికి అన్ని చెరువులకు కలిపి లక్ష 60 వేల చేప పిల్లలను వచ్చినప్పుడు తెలిపారు. గార్ల ఒడ్డు , టీ ఎల్ పేట, కేసుపల్లి,జన్నారం, మేడేపల్లి, నాచారం, బురద రాఘవాపురం, సూర్య తండ గ్రామాలకు చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జి వి ఎస్ నారాయణ, ఫిషరీస్ అసిస్టెంట్లు గ్రీష్మ, రఘుపతి, రాజేష్, రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల స్కాలర్షిప్‌లను 20 వేలకు పెంచాలి

- కలెక్టర్‌కు వినతి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి,అక్టోబర్22 :** ప్రభుత్వం బీసీ ,ఏబీసీ , ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకుండా ఏళ్లు తరబడి జాప్యం చేస్తుందని, వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని మంగళవారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణ చారితో కలిసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు . అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాలేజి కోర్సులు చదివే 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజులు,స్కాలర్ షిప్ లకు ఇవ్వటానికి బడ్జెటు ఉండదా? ప్రభుత్వం వచ్చి పది నెలలు గడిచిన కూడా విద్యార్థుల స్కాలర్షిప్ ఇవ్వకపోవడం మరియు కనీసం కొనసాగుతున్న స్కీములకు కూడ బడ్జెట్ ఇవ్వడం లేదు అని, ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలేజీ లెక్చరర్లకు జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదన్నారు. అద్దె భవనాలకు అద్దె చెల్లించకపోవడం చాలా దారుణం అని అన్నారు . కాలేజీ యాజమాన్యాలు అప్పుల పాలై నానా ఇబ్బందులు పడుతున్నారు అని శ్రీనివాస్ అన్నారు . పేద కులాలు చదువుకోవడానికి ఫీజులు ఇవ్వకుండా స్కాలర్ షిప్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు అన్నారు. ఇంజనీరింగ్ ,ఎంబీఏ,ఎంసీఏ,పీజీ,డిగ్రీ,ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు . ఎస్.టి,ఎస్.సి,మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగానే బిసి,ఈబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . ప్రస్తుతం ఇంజినీరింగ్ , ఫార్మసి , మెడికల్ , పి.జి., డిగ్రీ , ఇంటర్ విద్యార్థులకు సగం ఫీజులు మాత్రమే మంజూరు చేస్తున్నారు అని మిగితా ఫీజులు కట్టలేక చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారు అని మొత్తం ఫీజులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి అదనంగా 150 కోట్లు మాత్రమే భారం పడుతుంది అని పెరిగిన ధరల ప్రకారం డే స్కాలర్స్ స్కాలర్ షిప్స్ ను సంవత్సరానికి రూ.5500 నుంచి 20 వేలకు పెంచాలని శ్రీనివాస్ పేర్కొన్నారు . గత 8 సంవత్సరాల కాలంలో నిత్యవసర ధరలు , పప్పు , నూనెలు , కూరగాయలు , ఇతర ఆహార వస్తువుల ధరలు , ఇంటి అద్దె రెండు నుంచి నాలుగు రెట్లు పెరిగాయి . పెరిగిన ధరల ప్రకారం స్కాలర్షిప్ లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సం. ఫీజుల బకాయిలు 4 వేల కోట్లు వెంటనే చెల్లించాలి , ఇంజనీరింగ్ పి.జి. డిగ్రీ– ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బీసీ , ఇబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలి , ఈ స్కీమును 2008 పెట్టినట్లుగా యదాతధంగా ఆమలు చేయాలి , కాలేజి ద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి నుంజూరుచేయాలి , ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15 వేలకు పెంచాలని మొత్తం ప్రభుత్వమే మంజూరు చేయాలన్నారు. , విదేశీ విద్యాకు అమెరికా , ఇంగ్లాండ్ , కెనడా , స్టేలియా లో చదివే విద్యార్థులందరికి రూ. 20 లక్షల "స్టై ఫండు" మంజూరు చేయాలని , బి.సి. కాలేజి హాస్టళ్లకు , గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి , ఐఐటీ , ఐఐమ్ కోర్సులు చదివే వారికీ ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అనులు చేయాలని కోరారు . బి.సి స్టడీ సర్కిల్ బడ్జెట్ ను 200 కోట్లకు పెంచాలనినారు. అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలి. కోచింగ్ వారికి 5వేల స్టై ఫండు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు , ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య , ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి కే నాగేశ్వరరావు , బలుసుపాటి ధనేశ్వరరావు , వెంకటేశ్వర తదితరులు ఉన్నారు.

### డిశంబర్ 9 లోపు అందరికీ

# రుణ మాఫీ చేస్తాం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలురుపాడు,అక్టోబర్ 22 (నవభూమి ప్రతినిధి) :** రాష్ట్ర ప్రజలు కు దీపావళి పండుగ కానుక గా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని నెలాఖరుకు అమలు చేస్తామని వైరా అసెంబ్లీ నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వెల్లడించారు. బుధవారం ఎం పి డి ఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కులు,బతుకమ్మ చీరెలు పంపిణీ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు హామీ ఇచ్చిన మేరకు రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజు డిశంబర్ 9వ తేదీ నాటికి రైతులందరికీ పూర్తి ఋణ మాఫీ చేస్తామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ల పేరుతో అంచానాలు పెంచి కమిషన్ కోసం సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను నత్తనడక తో వ్యవహరించి పూర్తి చేయలేదని ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిన వెంటనే జూలురుపాడు నుంచి ఏనుకూరు నాగార్జున సాగర్ అనుసంధాన రాజీవ్ లింక్ కెనాల్ కు 100 కోట్ల రూపాయలతో పని పూర్తి చేసినట్లు తెలిపారు. దీనితో గోదావరి కృష్ణ నదుల అనుసంధానం చేసినట్లైదన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో అనేక మంది సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. జూలూరుపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 256 లో గత 100 సంవత్సరాలు నుంచి దళితులు సాగుచేసుకుంటున్న భూమిని రెవెన్యూ అధికారులు అటవీశాఖ అధికారులకు స్వాధీనపరిచారనే సమాచారం మేరకు దళిత నాయకులు వినతి పత్రం సమర్పించ గా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి స్థానిక తహసిల్దార్ ను సమస్య పరిష్కరించాలని సూచించారు. బేతాళపాడు గ్రామంలో డొంక సమస్యను తెలుగు దేశం పార్టీ మండల నాయకులు చలమల గోవిందు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్య క్రమంలో అధికారులు ఎం పి డి ఓ తాళ్లూరి రవి,తహశీల్దార్ స్వాతి బిందు, ఆర్ ఐ తిరుపతిరావు, ఎం పి ఓ తులసీ రాం, వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి,మండలాధ్యక్షులు మంగి లాల్, ఓబిసి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహా రావు, దుద్దుకూరు మధు,వేల్పుల నరసింహా రావు,పోతురాజు నాగరాజు,నవీన్ రాథోడ్,దుద్దుకూరు సుమంత్,ధరావత్ రాంబాబు, చౌధం నరసింహా రావు, మహిళా నాయకురాలు గుగులోత్ ప్రియాంక రాంబాబు,బానోత్ హాతిరాం, ధర్మ రాజుల వెంకట నారాయణ తది తరులు పాల్గొన్నారు.



## ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు

### హామీల జాప్యంతో పెరుగుతున్న అసహనం - సీపీఐ(ఎం)



**కారేపల్లి,నవభూమి,అక్టోబర్22 :** ప్రజాఉద్యమాల తోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను అడ్డుకోవచ్చని ప్రజావ్యతిరే విధానాలపై ప్రజాఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో దాసరి మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని మరచి మతతత్వ పోకడలతో ప్రజల మధ్య ఉద్రిక్తలు పెంచుతుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యుడు సతమతమవుతూ మోడీ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. దాని నుండి దారిమళ్లించటానికి బీజేపీ మతరాజకీయాలను రాజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జాప్యంతో లబ్ధిదారులలో అసహానం పెరుగుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టమైన ప్రకటనలు రాక రైతులు పెడ్డుబడుల కోసం అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే రైతు భరోసా వేయాలని, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ల పైకం పెంపు, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇండ్ల పక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. సీపీఐ(ఎం) మూడెండ్లకు ఒక సారి ప్రజాస్వామ్యయుతంగా గ్రామ స్ధాయి నుండి కేంద్ర స్ధాయి వరకు కమిటీలు ఎన్నుకుంటుందన్నారు. ఇప్పటికే గ్రామశాఖ అయ్యాయని, మండల మహాసభలు నిర్వహణకు సన్నహాకాలు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 9,10 తేదిలలో మహాసభలను అమరజీవి దమ్మాలపాటి వెంకటయ్య నగర్‌లో అమరులు భూక్యా జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు సంబంధించి ఈనెల 25న సన్నహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేధావలు, ప్రజాసంఘాల నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజావత్ చందర్, సైదులు, బన్సీ,. బాలు. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చక్క'టీ' ఆలోచన

**ఖమ్మం-నవభూమి :** మహిళా స్వావలంబనకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకొని ఎదుగుతున్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మహిళా సంఘాల కోసం వినూత్న ఆలోచన చేశారు. మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లావ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో 'స్త్రీ టీ స్టాల్'లు ఏర్పాటు చేయించనున్నారు. డీఆర్డీఏ అధికారులు ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మహిళలకు క్యాంటీన్‌ల నిర్వహణ బాధ్యత అప్పగించాలని ఆదేశించింది.మరో వైపు 'స్త్రీ టీ స్టాల్స్' సిద్ధం చేస్తున్నారు. జిల్లాలోని హైవే రహదారులు, ప్రధాన రహదారుల వెంట, పట్టణ, మండల కేంద్రాల్లో రద్దీ కూడళ్లు, టైర్ పంక్చర్ దుకాణాల వద్ద, అన్ని మండల, డివిజన్ కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో 'స్త్రీ టీ స్టాల్స్' ఏర్పాటు చేయనున్నారు. స్టాల్స్ నమూనాలు కలెక్టరేట్ ఆవరణలో రూపొందిస్తున్నారు. కలెక్టరేట్ వద్ద నిర్మించిన ఆర్టీసీ బస్‌షెల్టర్‌కు అనుసంధానంగా ప్రత్యేకంగా ఇందిర మహిళ టీ స్టాల్ నిర్మించారు. కలెక్టరేట్‌లోని క్యాంటీన్ నిర్వహణ బాధ్యతను వి.వెంకటాయపాలెంలోని మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించనున్నారు. జిల్లా మహిళా సమాఖ్య, మండల కేంద్రాల్లో మండల మహిళా సమాఖ్యలు, ఆయా గ్రామాల్లో గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల వారికి టీ స్టాల్స్ నిర్వహణ అప్పగిస్తారు. పోటీ లేకుండా ఆయా గ్రామాల్లోని మహిళలకే వాటిని కేటాయించనున్నట్లు అధికారులు చెపుతున్నారు.




### ప్రజలకు ఏ సమస్య వచ్చినా

# నేరుగా నన్ను కలవండి

- అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు









***మణుగూరు అక్టోబర్ 22 నవభూమి ప్రతినిది, :*** కరకగూడెం మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ, సమత్ బట్టుపల్లి గ్రామంలో అన్ని శాఖల అధికారులతో మంగళవారం పంచాయతీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో ప్రజల సమక్షంలోనే మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేసారు. అలాగే పంచాయతీలలో నీటి సరఫరా గురుంచి, కరెంటు సమస్యల గురుంచి, ఇరిగేషన్, విద్య, వైద్యం అన్ని సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారం లోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ అదేశించారు. ఈనెల ఆఖరిలోగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అలాగే కొత్త ఫ్యామిలీ కార్డు సర్వే జెరుగుతుందని, అర్హులయిన ప్రతి ఒక్కరికీ ఇప్పించే బాధ్యత తనదని చెప్పడం జరిగింది. అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తానే చూసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రాలు అందజేశారు. తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్, సమత్ బట్టుపల్లి మాజీ సర్పంచులు పోలేబోయిన తిరుపతయ్య, శ్రీవాణి, బట్టుపల్లి మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, గొగ్గలి రవి, జలగం కృష్ణ, వట్టం చుక్కయ్య, పూణేమ్ బుచ్చయ్య, పడిగా సమ్మయ్య, మోడెపు సాంబయ్య, కరకపల్లి నగేష్, బిజ్జా రామనాథం, బుడుగుల మధు తదితరులు పాల్గొన్నారు

### డబ్బులు మాయం..

# ఖాతాదారుల్లో అయోమయం

**అశ్వాపురం-నవభూమి :** అశ్వాపురం మండలం నెల్లిపాకబంజరలోని నెల్లిపాక తపాలా బ్రాంచి కార్యాలయంలో రూ.లక్షల గోల్‌మాల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.డిపాజిట్ సొమ్మును ఖాతాల్లో జమచేయకుండా పక్కదారి పట్టించటం గమనార్హం.బయటపడిందిలా..నెల్లిపాక తపాలా కార్యాలయంలో మంద్రు గోపాలరావు నాలుగు నెలల క్రితం రూ.6లక్షలు డిపాజిట్ చేశారు. ఆయన పేరిట ఖాతా తెరిచి నంబర్ సహా రసీదును అతికించి పాసుపుస్తకాన్ని సిబ్బంది అందించారు. వారం క్రితం భద్రాచలం ప్రధాన తపాలా కార్యాలయానికి గోపాలరావు వెళ్లారు. తన ఖాతాలోని డబ్బుల గురించి ఆరాతీయగా అదసలు పోస్టాఫీస్ ఖాతానే కాదని అక్కడి సిబ్బంది బదులిచ్చారు. నకిలీ ఖాతా అని తెలుసుకొని గోపాలరావు లబోదిబోమన్నారు. ఇదే విషయాన్ని గ్రామంలోని పలువురు ఖాతాదారులకు చేరవేశారు. నెల్లిపాక బ్రాంచికి చెందిన పలువురు ఖాతాదారులు భద్రాచలం, సారపాక వెళ్లి ఆరాతీయగా వారి ఖాతాల్లోనూ డబ్బులు జమ కాలేదని తేలటంతో విషయం గుప్పుమంది.అధికారులకు వినతి..సాధారణ తనిఖీల్లో భాగంగా మణుగూరు ఐపీ రామమూర్తి, మెయిల్ ఓవర్సీల్ సుధీర్ నెల్లిపాక తపాలా కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా పలువురు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మణుగూరు ఐపీ (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్), మెయిల్ ఓవర్సీల్ సోమవారం విచారించారు.మచ్చుకు కొన్ని.. జి.మోహనరావు, కె.విజయ రూ.1.50లక్షల చొప్పున, జి.వెంకటరమణ, జి. వెంకటయ్య రూ.50వేల చొప్పున, కుమారస్వామి రూ.40వేలు ఇలా.. వీరందరి ఖాతాపుస్తకాల్లో డబ్బులు కట్టినట్లు ముద్రలు కనిపిస్తున్నాయి. బి.సంపత్ రూ.2లక్షలు, సీహెచ్ రాము రూ.54వేలు, బి.తిరుమల రూ.30వేలు కట్టినట్లు వీరి పాసుపుస్తకాల్లో ముద్రలు లేవు. డబ్బులు చెల్లించినట్లు రసీదులు లేవు. ముద్రలు ఉన్నా.. లేకపోయినా వీరందరి ఖాతాల్లో డబ్బులు జమకాకపోవటం గమనార్హం.సమగ్రంగా విచారించిన అనంతరం ఎంతమంది ఖాతాల్లో ఎన్ని లక్షల డబ్బు జమకాలేదో తెలుస్తుంది. నెల్లిపాక బ్రాంచి కార్యాలయం పోస్ట్‌మాస్టర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఖాతాదారులందరికీ న్యాయం చేస్తాం.



# కట్టలేరులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 22 :** మండల పరిధిలోని రాజులదేవర పాడు గ్రామానికి చెందిన గంతాల వెంకటేశ్వరరావు (30) అనే వ్యక్తి మంగళ వారం ఉదయంకట్టలేరులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి ఉధృతికి కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. వెంకటేశ్వరరావు గల్లంత యిన విషయాన్నికుటుంబసభ్యులు,స్థానికులు తెలుసుకొని కట్టలేరు వద్దకు వెళ్లి వెతికారు. వరద ఉధృతికి ఆచూకీ తెలియక పోవడంతో విషయాన్ని స్థానిక ఎస్సై కి తెలియ జేశారు.విషయం తెలుసుకున్న ఎస్సై పి.వెంకటేష్ రెస్క్యూ టీమ్ తో కలసి గాలింపు చర్యలు చేపట్టారు.మంగళవారం రాత్రి వరకు వెంకటేశ్వర రావు ఆచూకీలభించలేదు. ఇతనికి భార్య ఒక కుమార్తె ఉన్నారు.తండ్రిఅప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# 24న దుబాయ్ బైక్ రైడ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్

### జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి

**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్ 22 :** ఈనెల 24 న మోడల్ కెరీర్ సెంటర్ గవర్నమెంట్ ఐటిఐ (టేకులపల్లి) ఖమ్మం నందు దుబాయ్ బైక్ రైడ్ ఎన్రోల్మెంట్ నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుబాయ్ (యూఏఈ) లో బైక్ రైడర్స్ డెలివరీ బాయ్స్ కి అధిక డిమాండ్ ఉన్నదని, ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఈ ఉద్యోగాలు ఉంటాయని, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అభ్యర్థులకు రిక్రూట్ మెంట్ కొరకు టామ్ కామ్ సహాయం చేస్తుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు అభ్యర్థులు 21 నుండి 40 వయస్సు కలిగి తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి, కనీసం మూడు సంవత్సరాల ఇండియన్ టూవీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు పాస్పోర్ట్ తప్పనిసరిగా ఉండాలని, ఏదైనా ఫుడ్ డెలివరీలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, మరిన్ని వివరాల కోసం %షిష్.శీఎశీవ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీఱ.ఱఅ% ని, 9440049861, 9440050951, 9440051452 నందు సంప్రదించాలని ఉపాధికల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కారేపల్లి మండలంలో పర్యటిస్తున్న శిక్షణ ఐఏఎస్‌లు

### స్వయం సహాయక సంఘాల పనితీరుపై అసక్తి

**కారేపల్లి,నవభూమి, అక్టోబర్22 :** కారేపల్లి మండలంలో శిక్షణ ఐఏఎస్ పర్యటిస్తున్నారు. ఐదు రోజుల పాటు రాజస్థాన్, డిల్లీ, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాలకు చెందిన శిక్షణ ఐఏఎస్‌లు మండలంలో పర్యటించనున్నారు. మంగళవారం మండలంలోని ఆల్యాతండాలో స్వయం సహాయక సంఘం సభ్యుల తో శిక్షణ తేజస్విని తబాని, అనితామీనా, వైభవ్‌మీనా, అల్టామాష్‌ఘాజీ, విపుల్ సింఘాల్ సమావేశమైనారు. సంఘాల మహిళలు స్వయం ఉపాధి తీసుకుంటున్న రుణాలు, లింకేజీ, స్త్రీనిధి రుణాలు వాటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు. తిరిగి ఎలా చెల్లిస్తున్నారో అడిగి తెలుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల లను సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇస్తున్న విద్య, పోషకాహారం పై ఆరా తీశారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించి అభినందించారు. శిక్షణ ఐఏఎస్‌ల వెంట ఎంపీడీవో సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, ఏపీవో సుధీర్, ఐకేపీ సీసీ లు ఉన్నారు.



# డాక్టర్ మద్దిశెట్టికి భారత ప్రతిభా రత్న అవార్డు

- విద్యా రంగంలో విశిష్ట సేవలకు జాతీయ స్థాయి పురస్కారం
- అఖిల భారత తెలుగు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో
- పదహారు రాష్ట్రాల తెలుగు ప్రతినిధుల సమక్షంలో
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అవార్డ్ అందుకున్న
- ఏకైక వ్యక్తి డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు








**జూలురుపాడు,అక్టోబర్ 22 (నవభూమి ప్రతినిధి) :** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత మండల విద్యాశాఖాధికారి,ఉత్తమ ఉపాధ్యాయులు పలు జాతీయ,రాష్ట్ర స్థాయి అవార్డుల గ్రహీత పలు స్వచ్ఛంద,సాంస్కృతిక, కళా,సినీ, రాజకీయ,రంగస్థల,మేధావుల చే డాక్టరేట్ సహా పలు అవార్డులు,రివార్డులు,పురస్కారాలు,ప్రశంసలు,సన్మానాలు, పౌర సత్కారాలు అందుకున్న మేటి. విద్యా రంగంలో దిగ్గజం డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు అవార్డుల వినీలాకాశంలో మరో తార మెరిసింది.అదే "భారత ప్రతిభా రత్న" విజయవాడ లోని ప్రెస్ క్లబ్ వేదిక గా సోమవారం అఖిల భారత తెలుగు సాంస్కృతిక సంఘం 24 వ వార్షికోత్సవ శుభ సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విద్యా రంగంలో అందించిన సేవలకు గాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఏకైక వ్యక్తి గా జాతీయ స్థాయి పురస్కారం తో అర్పిత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కనగళ్ళ విజయకుమార్ చేతుల మీదుగా పదహారు రాష్ట్రాల తెలుగు ప్రతినిధుల సమక్షంలో డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు కు అవార్డు పురస్కారం తో పాటు బంగారు పతకం,ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు.ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలో డాక్టర్ మద్దిశెట్టి కి మాత్రమే దక్కటం విశేషం. ఈ సన్మాన కార్య క్రమంలో జుడీషియల్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్,తిరుమల తిరుపతి దేవస్థానం విశ్రాంత జే ఈ ఓ లక్ష్మీకాంతం ఐఏయస్,ప్రముఖ కన్నడ సినీ నటి పంకజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలో తనకు మాత్రమే ఈ అవార్డు ప్రదానం చేయటం ఎంతో సంతోషాన్నిచిందని ఆనందం వ్యక్తం చేశారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో పలు సంస్థలు విద్యా రంగంలో తన సేవలను గుర్తించి సత్కరించటం తన పూర్వ జన్మ సుకృతం అని భావోద్వేగానికి లోనయ్యారు.తనను అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మద్దిశెట్టి సతీమణి పద్మ పాల్గొన్నారు.ఆమె సహకారంతోనే తను విద్యా రంగంలో మెరుగైన సేవలు అందించగలిగానని చెప్పారు.డాక్టర్ మద్దిశెట్టి కి మరొక జాతీయ స్థాయి అవార్డు రావటం పట్ల పూర్వ విద్యార్థులు,మిత్రులు, సహచర ఉద్యోగులు, బంధుమిత్రులు,అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- పిఆర్‌సి,డిఏలను అమలు చేయాలని
- పి ఆర్ టి యూ,టి పి యూ యస్ ఉపాధ్యాయ సంఘాల నిరసన



**జూలూరుపాడు,అక్టోబర్ 22 (నవభూమి ప్రతినిధి) :** ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళ వారం స్థానిక పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో పి ఆర్ టి యు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు (డీ వీ) ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పూర్తి గిరిజన ప్రాంతమైన భద్రాద్రి జిల్లా ఉపాధ్యాయ,ఉద్యోగులకు ప్రభుత్వ ధరతో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు అభ్యర్థికి ఓటు ఇవ్వాలని కోరారు.డీఏ లను విడుదల చేసి దీపావళి పర్వదినాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆనందంగా పండుగ జరుపుకునే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు షేక్ జహంగీర్ షరీఫ్,మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్,ఉపేందర్,జిల్లా కార్యదర్శులు శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శులు షకీలా,వెంకటరమణ,సభ్యులు శ్యాంసుందర్,లక్ష్మణ్, ఆర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి పి యూ యస్) ఆధ్వర్యంలో.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయుల కు పెండింగ్ లో ఉన్న డి ఎ ను వెంటనే విడుదల చేయాలని,నూతన పి ఆర్ సి ని ప్రకటించాలని బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల మెడికల్,జిపిఎఫ్,సరెండర్,రిటైర్మెంట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళ వారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరూ స్వచ్ఛందంగా నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరనయ్య,శాంతకుమారి,శ్రీనివాస్,ఉమాశకుంతల, ఉమామహేశ్వరి,వెంకటేశ్వర్లు,రామనాథం,సునీత, సర్దార్ వల్లభాయ్ పటేల్,పద్మ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద మహిళలకు చీరల పంపిణి



**కారేపల్లి,నవభూమి, అక్టోబర్22 :** దీపావళి పండుగను పురస్కరించుకోని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ మంగళవారం కారేపల్లిలో నిరుపేద మహిళలకు చీరలను పంపిణి చేశారు. దీపావళి సందర్బంగా 50 మంది తోబుట్టులతో సమానమైన మహిళలకు చీరలను అందజేసినట్లు గౌసుద్దీన్ తెలిపారు. కారేపల్లిలో ఆపదలో ఉన్నా ఎవరికైనా తన స్థోమతను బట్టి సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సోమందు రాములు, ఖలీలూల్లాఖాన్స ముతా మేస్త్రీ కొప్పుల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ చేస్తాం: ఎమ్మెల్యే

**దమ్మపేట-నవభూమి :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దసరా, దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని గండుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం దసరా, దీపావళి పండుగలను మహిళలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలంతో దేశ ప్రగతికి బాటలు

**ఖమ్మం-నవభూమి :**సమాజంలో శాంతి స్థాపనకు అమరులైన పోలీసుల త్యాగంతోనే దేశ ప్రగతికి బాటలు పడ్డాయని కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్ముడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో అమరవీరుల స్తూపం వద్ద సోమవారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పక్షపాతంగా అమలుచేయటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పోలీసు అమరవీరుల కుటుంబాలకు వారికి సూచించారు. సీపీ సునీల్దత్ మాట్లాడుతూ పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని చెప్పారు. గార్డ్ ఆఫ్ హానర్ పరేడ్ ఇన్ఛార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులుబాసిన 214 మంది అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ నరేశ్కుమార్ చదివి వినిపించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్ర, ఆదివారాల్లో సైకిల్ ర్యాలీ, శనివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు ఆదివారం, విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలను ఈనెల 28న, ఆన్లైన్ ఓపెన్ హౌస్ను 29న నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. అదనపు డీసీపీలు నరేశ్కుమార్, ప్రసాద్రావు, విజయబాబు, ఏసీపీలు వెంకటేశ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రహెమాన్, రఘు, సాంబరాజు, రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేశ్, అప్పలనాయుడు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



# మహిళలపై దాడులు, శ్రమదోపిడీని ఎదుర్కొందాం






**కొత్తగూడెం-నవభూమి :** 'దేశవ్యాప్తంగా మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి.28 శాతం మంది స్త్రీలు బాధితులే. గంటకు 50 మందిపై దాడులు జరుగుతున్నాయి. నాలుగేళ్లలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగాయి. తమపై లైంగిక దాడులు జరిగినట్లు రోజుకు 80 మంది మహిళలు న్యాయం కోసం ఆశ్రయిస్తుండటం బాధాకరం' అని రాజ్యసభ మాజీ సభ్యురాలు, సీపీఎం జాతీయ నాయకురాలు బృందాకారాట్ అన్నారు. ఆదివాసీ మహిళలపైనా దాష్టీకాలు ఆగడం లేదని, మతం కోణంలో మైనార్టీ స్త్రీలపై దాడులు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు.పదేళ్లలో 65 వేల మంది వివాహితులు వరకట్న వేధింపులకు బలయ్యారని.. వీరిలో అత్యధికులు హిందువులే నని తెలిపారు. పురుషాధిక్య సమాజంలో నేటి మహిళ దోపిడీకి గురవుతోందని, దీనికి వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో సోమవారం ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 4వ రాష్ట్ర మహాసభలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.'తెలుగు భాష రాకున్నా నా మనసు మీతోనే ఉంటుంది. సింగరేణిలో 49 శాతం మాత్రమే వాటా కలిగిన కేంద్రం ఆ సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు యత్నిస్తోంది. సింగరేణి ప్రాంతాల్లో మహిళలు, ఆదివాసీలకు మనుగడ లేకుండా చేసే కుట్ర జరుగుతోంది. వారికి స్థానికంగా జీవించే హక్కు లేదా? కేంద్రం దృష్టిలో పేదలు, మహిళలకు విలువల్లేవు. అందుకే వారిని ఈ ప్రాంతం నుంచి వెళ్లగొడుతోంది' అని అన్నారు. కనీస వేతనాలకు నోచని మహిళా కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని ధ్వజమెత్తారు. 3 వేల కిలోల మట్టిని మోసేందుకు కేవలం రూ.250 ఉపాధి కూలి చెల్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆన్లైన్ మస్టర్లో వేలిముద్రలు పడకపోవడంతో ఎందరో కూలీలు వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. ఇదెక్కడి డిజిటల్ ఇండియా' అని కారాట్ ఎద్దేవా చేశారు. వాగ్దానాలు నెరవేర్చకుంటే ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం..తెలంగాణ ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం, ఉదయం, సూర్యావతి తదితరుల స్ఫూర్తితో రాష్ట్రంలో అనేక చోట్ల భూములు, ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు జరిగాయి. ఎందరో జైళ్లకు వెళ్లారు. కానీ, ఇళ్లు, భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలి. ఇందులో భాగంగానే గత భారాస ప్రభుత్వాన్ని ఓడించారు. కొత్తగా కాంగ్రెస్ సర్కారును గెలిపించుకొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వాగ్దానాల్ని అమలు చేయలేకపోతే నిద్రపోనివ్వం' అని ఆమె హెచ్చరించారు. వంటింట్లో ఉల్లిగడ్డ కోస్తే కళ్లల్లోంచి నీరొచ్చేదని.. ప్రస్తుతం పెరిగిన ధరలతో వాటిని కొనుక్కోలేక కన్నీరు పెడుతున్నామని అభిప్రాయ పడ్డారు. ఆకాశాన్నంటే నిత్యావసరాల ధరల నేపథ్యంలో మహిళల ఆహార భద్రత కోసం ఐద్వా పోరాడాలన్నారు.అప్పుల ఊబిలోంచి బయటపడేయాలి... సనాతన వాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. పేద మహిళలు సంసారాన్ని నడిపేందుకు ఎన్నో అవస్థలు పడుతున్నారని, కొందరు మైక్రో ఫైనాన్స్ కంపెనీల విషవలయాల్లో చిక్కుకొంటున్నారని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం థావలే తెలిపారు. రైతుల రుణమాఫీ తరహాలో స్త్రీలను అప్పుల ఊబిలోంచి బయటపడేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టకపోతే భారాస మాదిరిగానే కాంగ్రెస్ను ఇంటికి పంపుతామని హెచ్చరించారు. మహిళలు సంఘటితమై బలమైన ఉద్యమాలను నడపాలని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి కోరారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గూడెంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ప్రదర్శనలో కొమ్ము నృత్యం, డప్పు నృత్యం ఆకర్షణగా నిలిచాయి. సభలో అరుణ జ్యోతి, పుణ్యవతి, టి.జ్యోతి, బుగ్గవీటి సరళ, సీతాలక్ష్మి, ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ భూములకు పక్కాగా లెక్కలు

**కొత్తగూడెం-నవభూమి :** పట్టణ భూములకు పక్కాగా లెక్కలుండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇప్పటివరకు సాగు భూములకు ఉండే నక్షా మాదిరిగా..పట్టణాలకు సైతం రూపొందించేలా చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 100 పట్టణాలకు నక్షా రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. అందులో రాష్ట్రం నుంచి ఎనిమిది పట్టణాలుండగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మణుగూరు పురపాలికను పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.పురపాలిక పరిధిలో కొనసాగనున్న సర్వే అన్నారం, చిన్నరావిగూడెం, అనంతారం, మణుగూరు రెవెన్యూ గ్రామాలను కలిపి మణుగూరు పురపాలికగా ఏర్పాటు చేశారు. దీని పరిధిలో అధికారులు సర్వే జరుపుతారు. సర్వే ఆఫ్ ఇండియా, పురపాలిక, భూమి కొలతలు- దస్త్రాల నిర్వహణ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా పైలెట్ ప్రాజెక్టును చేపట్టనున్నారు. నక్షా పథకంలో ప్రతి ఇల్లు, ఆస్తిని పక్కాగా సర్వే చేయనున్నారు. అక్షాంశాలు, రేఖాంశాలతో ఆస్తుల హద్దులు గుర్తించి వాటి విస్తీర్ణాలను డిజిటల్ పద్ధతిలో నిక్షిప్తపరుస్తారు. అనంతరం ఇల్లు లేదా ఆస్తికి 'ప్రాపర్టీ కార్డులు' అందజేస్తారు. వచ్చే డిసెంబరు నాటికి పైలెట్ సర్వే పూర్తిచేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.తేలనున్న ఆక్రమణలు.ఈ సర్వే ద్వారా మణుగూరు పురపాలిక పరిధిలోని ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన విస్తీర్ణాలు, వాటి హద్దులను అధికారులు గుర్తించనున్నారు. ఇప్పటివరకు అన్యాక్రాంతమైన భూముల వివరాలు తేలనున్నాయి. పురపాలిక పరిధిలో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటల భూ వివరాలు వెలుగులోకి వచ్చే ఆస్కారముంటుంది. మురికి వాడలు, బస్తీలు, కాలనీల్లోని చిన్నచిన్న ఇళ్ల స్థలాలకు సైతం పటాలు రూపొందనున్నాయి.యాజమాన్య హక్కులపై సందేహాలు 1/70 చట్టం పరిధిలోని మణుగూరు పురపాలికలో భూములు కొని నివాసముంటున్న గిరిజనేతరుల ఇళ్లు, ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు ఎలా జారీ చేస్తారనే విషయంపై స్థానికుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గిరిజనేతరులు కొన్న భూములకు బ్యాంకులు సైతం రుణాలివ్వటం లేదు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వమే ప్రాపర్టీ కార్డులు జారీ చేసి వాటి ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. 1/70 చట్టం అమలవుతున్న మణుగూరు లాంటి ప్రాంతాల్లో అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. కేవలం చట్టం పరిధిలోకి వచ్చేవాటికి మాత్రమే కార్డులు జారీ చేస్తారా? లేక అన్నింటికీ ఇస్తారా అనేది వేచిచూడాలి.పైలెట్ ప్రాజెక్టు కింద మణుగూరు పురపాలిక పరిధిలోని భూములను సమగ్రంగా సర్వే చేయనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు అందాల్సి ఉంది.



# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- పాఠశాల హెడ్ మాస్టర్ పై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలి
- ఆసుపత్రి నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలి
- ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ







**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 22 :** ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల లబ్ది పొందేలా అధికారులు పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి నిర్వహించారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర అంశాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఈఈ హౌసింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జాతీయ రహదారులు, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, బ్యాటరీ ఆధారిత వాహనాలను అవసరం, అర్హత ఉన్న దివ్యాంగులకు అందించేందుకు కేంద్ర అధికారులను ఫాలో అప్ చేస్తూ క్యాంపు నిర్వహణ కోసం కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ట్రై సైకిళ్లు నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పత్తి పంట అధికంగా పండుతూ జిన్నింగ్ మిల్లులు లేని క్లస్టర్లను గుర్తించాలని, అక్కడ సిసిఐ ద్వారా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచారణ నిర్వహించి ఆ నివేదికను నేరుగా జిల్లా కలెక్టర్, ఎంపీకి అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే సిబ్బంది, అధికారులను ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు. సత్తుపల్లిలో మంజూరైన ఆసుపత్రులలో సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు కలెక్టర్ ద్వారా నివేదిక సమర్పించాలని ఎంపీ సూచించారు. జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు. అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఇసుకను సొంత అవసరాలకు ప్రజలు వాడుకునేందుకు గల అవకాశాలను పరిశీలించి అనుమతించాలని ఎంపీ అధికారులను కోరారు. యాసంగి నుంచి పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతుల తరఫున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ జిల్లా కలెక్టర్ కు సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా అవసరం ఉన్న అంగన్వాడి భవనాలు, మరమ్మత్తులకు గురైన భవనాల మొదలగు వివరాలను పార్లమెంట్ సభ్యులకు అందించాలని అన్నారు. సుగమ్య భారత్ అభియాన్ క్రింద దివ్యాంగుల కోసం ప్రజా సంచార ప్రదేశాలలో ప్రభుత్వం కల్పించిన ఇన్ ఫ్రా వివరాలను ఆడిట్ చేయాలని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలో 5 మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చిన్నారి కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో పిల్లల హెల్ప్ లైన్, డ్రగ్స్ వినియోగం, బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు. జిల్లాలో పండే పంటల ఆధారంగా ఏర్పాటు చేయడానికి అవకాశం గల పరిశ్రమల స్టడీ నిర్వహించామని అన్నారు. ఎథనాల్ ఫ్యాక్టరీ, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, రైస్ మిల్లర్ల క్లస్టర్లు, పౌల్ట్రీ, కారం తయారీ కేంద్రం, మొదలగు పరిశ్రమల ఏర్పాటుకు మన జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా రుణాలు, పిఎంఎఫ్ఎంఈ, ముద్రా రుణాలు మొదలగు అంశాలపై ప్రచారం కల్పిస్తూ, అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని, రుణాలు పొందేందుకు ఏ దరఖాస్తులు సమర్పించాలి, మొదలగు వివరాలను ఆసక్తి గల వారికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అక్రమ బియ్యం తరలింపు నివారణకు తీసుకుంటున్న చర్యలు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం బోనస్ లో అవకతవకలను అరికట్టేందుకు ధాన్యం నాణ్యతతో పాటు సన్న రకం ధాన్యం రైతు ఆ గ్రామంలో పండించారని, ఇంత దిగుమతి వచ్చిందని వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా సదరం క్యాంప్ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం లక్షా 50 వేల పైగా వివిధ రకాల పెన్షన్లు అందుతున్నాయని, మరో 15 వేల వరకు పెన్షన్లు జారీ చేయాల్సి ఉంటుందని, ఇందులో డయాలసిస్ పేషెంట్లు కూడా ఉన్నారని, ప్రభుత్వం నుంచి నూతన పెన్షన్ మంజూరు కొరకు ఆదేశాలు వచ్చిన వెంటనే నూతన పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు అనువైన స్థలాలను ఎంపిక చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఇండ్లు లేని ప్రజలు ఎంతమంది ఉన్నారు, అందులో నిరుపేదలు ఎంతమంది మొదలగు ప్రాథమిక సర్వే నిర్వహించామని కలెక్టర్ వివరించారు. జిల్లాలోలబ్ధిదారులకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్రోచ్ రోడ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతన డీఎస్సీతో మన జిల్లాలో 500 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చారని అన్నారు. ఉపాధ్యాయుల కొరత లేనందున పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో కనీస మౌళిక వస్తువులు కల్పించామని అన్నారు. పాఠశాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించడానికి వీలు లేదని , సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని నివేదికను సత్తుపల్లి ఎమ్మెల్యేకు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి పాలు, ఆయిల్ దుర్వినియోగం అవుతున్నాయని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందేంచే సబ్సిడీలు, రుణాలు మొదలగు అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. పిఎంఎఫ్ఎంఈ ద్వారా గిరిజనులను పారిశ్రామికవేత్త తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశం గురించి తెలియజేస్తూ ఆసక్తి గలవారు అంది పుచ్చుకునేలా చూడాలని అన్నారు. మిల్లుల దగ్గర ధాన్యం నాణ్యతపై ఎటువంటి కొర్రిలు జరగకుండా చూడాలని, రైతులకు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఖమ్మం జిల్లా కేంద్రానికి రావాల్సి ఉందని, ఇది దివ్యాంగులకు చాలా ఇబ్బందిగా ఉందని, నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో కూడా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌళిక వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ కు అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసి, సస్పెన్షన్ కు గురైన హెడ్మాస్టర్ ను అదే పాఠశాలలో ఎలా పోస్టింగ్ ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తన అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని అన్నారు. అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు అన్నారు. సత్తుపల్లిలో మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయి మొదలగు వివరాలను ఆరా తీశారు. పనులు పూర్తి చేయడంలో ఆలస్యంచేస్తున్న కాంట్రాక్టర్ కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎలా అప్పగించారని, సింగల్ టెండర్ ఎలా అనుమతి ఇస్తున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు దారి మధ్యలో రైల్వే లైన్ దగ్గర ఆర్.ఓ.బి లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా బ్రిడ్జి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రాధాన్యతగా భావించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇసుక తరలింపు అవకాశం కల్పించాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ రైల్వే లైన్, ఖమ్మం ఇల్లందు దారిలో రైల్వే లైన్ ఉందని, ఇక్కడ ఆర్.ఓ.బి. లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యుత్ స్తంభాలు అవసరమున్న చోట వేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

